ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్

ఫిబ్రవరి 24 నుంచే వార్షిక పరీక్షలు!



(మిగతా 2లో)

TELUGU & ENGLISH డిజిటల్ మీడియా | FAST NEWS | VIDEO NEWS | e-PAPER | DIGITAL SERVICES • 24/7

టీ-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం ... 24/7 ప్రజా సేవలో...

వార్తలు | వీడియోలు | ఫోటోలు | ఇంటర్వ్యూలు | ప్రజా సమస్యలు | ప్రత్యేక కథనాలు | విశ్లేషణలు

epaper,www.tmedia.net.in | YouTube | facebook

ఆదివారం 01/11/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మహిళల అండాల అక్రమ సేకరణ ముఠా అరెస్ట్!





⏭ వివిధ రాష్ట్రాల నుంచి యువతుల రప్పింపు

⏭ ఐవీఎఫ్ కేంద్రాలకు సరఫరా?

టీ మీడియా, అక్టోబర్ 31 , హైదరాబాద్:

పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మహిళల అండాలను అక్రమంగా సేకరిస్తున్న ముఠా వ్యవహారం హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. డబ్బు ఆశ చూపించి వివిధ రాష్ట్రాలకు చెందిన యువతులను నగరానికి రప్పించి, హాస్టళ్లు, అపార్ట్‌మెంట్లలో ఉంచి వారి నుంచి అండాలను సేకరిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడితో పాటు మొత్తం ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. హాస్టల్ ముసుగులో అక్రమ దందా సరూర్‌నగర్ (మిగతా 2లో)

కిచెన్లలో బొద్దింకలు, ఎలుకల వ్యర్థాలు..

⏭ 14 హోటళ్ల లైసెన్సులు రద్దు!

టీ మీడియా, అక్టోబర్ 31 , హైదరాబాద్:

మహానగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో అపరిశుభ్రతపై అధికారులు కొరడా ఝుళిపించారు. గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లపై అక్టోబర్ 31న భారీ స్థాయిలో తనిఖీలు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన 22 ప్రత్యేక బృందాలు ఫుడ్ సేఫ్టీ అధికారులతో పాటు పోలీసుల సహకారంతో మొత్తం 22 ఆహార సంస్థల్లో తనిఖీలు చేపట్టాయి.ఈ తనిఖీల్లో పలు హోటళ్ల కిచెన్లలో



దారుణమైన అపరిశుభ్ర పరిస్థితులు వెలుగులోకి వచ్చాయి. వంటగదుల్లో బొద్దింకలు, ఈగలు సంచరిస్తుండగా.. కొన్ని చోట్ల ఎలుకల వ్యర్థాలు కనిపించాయి. కుళ్లిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, గడువు ముగిసిన ఫుడ్ ఐటమ్స్‌ను గుర్తించారు. వెజ్, నాన్‌వెజ్ ఆహార పదార్థాలను ఒకే ఫ్రిజ్‌లో నిల్వ చేయడంతో పాటు, వండిన ఆహార పదార్థాలను సరైన లేబుల్స్ లేకుండా భద్రపరుస్తున్నట్లు (మిగతా 2లో)

ఇండీ కూటమి మాక్ పార్లమెంట్

సీఈసీపై అభిశంసన తీర్మానం

టీ మీడియా, అక్టోబర్ 31 ,ఢిల్లీ బ్యూరో:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా ఆదేశాల మేరకు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఎన్నికల కమిషన్‌ను నడుపుతున్నారని రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. దీనివల్ల దేశంలో సామాన్యుడి ఓటు హక్కు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేయాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియను నిలిపివేయాలని ఖర్గే డిమాండ్ చేశారు. శనివారం దిల్లీలోని ఖర్గే అధికారిక నివాసంలో లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షతన ప్రతిపక్ష ఇండీ కూటమి 'మాక్ పార్లమెంట్' సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్?కు వ్యతిరేకంగా కాంగ్రెస్ 'బహిరంగ ప్రజా అభిశంసన' తీర్మానం ప్రవేశపెట్టింది. అనంతరం ఖర్గే మాట్లాడుతూ,



సీఈసీ కుమార్‌పై 'ఆరోపణలను' సభలో చదివి వినిపించారు.జ్ఞానేశ్ కుమార్ దేశద్రోహానికి పాల్పడ్డారని ఖర్గే ఆరోపించారు. ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని రద్దు చేసి ఆయనను ఆ పదవిలో నుంచి (మిగతా 2లో)

ఏపీలో మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం

2,382 స్థానాలకు 11,805 పోలింగ్ కేంద్రాలు

36 వేల మంది పోలీసులతో భద్రత



టీమీడియా , అక్టోబర్ 31 , అమరావతి బ్యూరో:

ఆంధ్రప్రదేశ్‌లో మరికొన్ని గంటల్లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఎన్నికల నిర్వహణ సామగ్రి ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. రాష్ట్రవ్యాప్తంగా 92 పట్టణ స్థానిక సంస్థలకు ఉదయం ఏడు గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుంది. ఇందులో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 73 మున్సిపాలిటీలు, ఆరు నగర పంచాయతీలు ఉన్నాయి.

11,805 పోలింగ్ కేంద్రాలు

షెడ్యూల్ ప్రకటించిన 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో 17 మున్సిపల్ చైర్‌పర్సన్ (మిగతా 2లో)

ఇస్రో ఖాతాలో మరో రికార్డ్



⏭ కక్ష్యలోకి మూడో స్వదేశీ అణు గడియారం

⏭ ప్రధాని మోదీ హర్షం

టీమీడియా , అక్టోబర్ 31 , నెల్లూరు :

అంతరిక్ష రంగంలో భారత్ మరో కీలక విజయాన్ని అందుకుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం విజయవంతమైంది. ఈ రాకెట్ ద్వారా నింగిలోకి పంపిన నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌వీఎస్-03 నిర్దేశిత ప్రవేశ కక్ష్యలోకి చేరుకుంది. నేవిగేషన్ ఉపగ్రహాన్ని నిర్దేశిత భూస్థిర కక్ష్యలోకి చేర్చడంతో శాస్త్రవేత్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రయోగం భారత అంతరిక్ష పరిశోధన రంగంలో మరో కీలక మైలురాయిగా నిలవనుంది.శుక్రవారం నిర్ణీత సమయం రాత్రి 11.51 గంటలకు శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో ప్రయోగ వేదిక నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. దాదాపు 24 గంటల కౌంట్‌డౌన్ అనంతరం (మిగతా 2లో)

తెలంగాణలో ఓట్ల తొలగింపు కలకలం

⏭ 5.84 లక్షల ఫామ్-7 దరఖాస్తులు

టీమీడియా , అక్టోబర్ 31 , హైదరాబాద్ బ్యూరో :

రాష్ట్రంలో ఫామ్-7 దరఖాస్తుల వ్యవహారం అనేక అనుమానాలకు తావిస్తున్నది. మనకే తెలియకుండా మన పేరును తొలగించాలని అభ్యంతరం చెప్తూ సమర్పించే ఈ ఫామ్ ఓటర్ల పాలిట పిడుగులా మారింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియలో అర్హత లేని ఓటర్ల పేర్ల తొలగింపు కోసం వినియోగించాల్సిన ఫామ్-7 కొందరు దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

భారీ సంఖ్యలో ఫామ్-7 దరఖాస్తులు

సమర్పించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటి? గడువు ముగిశాక వేల సంఖ్యలో దరఖాస్తులు రావడం ఏమిటి? ఈ దరఖాస్తులు నిజంగా సామాన్య ఓటర్లు చేశారా? రాజకీయ పార్టీల



బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) సమర్పించారా? లేక సంఘటితంగా కొందరు వ్యక్తులు ఒక నిర్దిష్ట వర్గం ఓటర్లను లక్ష్యంగా చేసుకుని దరఖాస్తు చేశారా? అనే అనుమానాలు రాష్ట్రవ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి.సీఈవో కార్యాలయం నుంచి అందించిన వివరాల ప్రకారం.. తెలంగాణలో 2026 జనవరి 1 నుంచి ఈ నెల 28 వరకు ఏకంగా 5,84,179 ఫామ్-7 దరఖాస్తులు అందాయి. వీటిలో 5,10,856 దరఖాస్తులకు ఆమోదం లభించింది. 55,028 తిరస్కరణకు గురికాగా, మరో 18,295 పెండింగ్‌లో ఉన్నాయి. లక్షలాది ఓటర్ల పేర్ల తొలగింపునకు సంబంధించిన ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నట్టు ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ గడువు ముగిసిన తర్వాత నమోదైన దరఖాస్తుల సంఖ్య. అక్టోబర్ 8 నుంచి 28 వరకు, అంటే క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ అనంతర కాలంలోనే 46,428 ఫామ్-7 దరఖాస్తులు అందాయి.వీటిలో 43,733 ఆమోదం పొందాయి. (మిగతా 2లో)

పోలీస్ స్టేషన్‌లోనే మహిళపై అత్యాచారం

⏭ పోలీస్ అధికారి అరెస్ట్! (మిగతా 2లో)

పోలీస్ స్టేషన్‌లోనే మహిళపై అత్యాచారం



⏭ పోలీస్ అధికారి అరెస్ట్!

టీ మీడియా, అక్టోబర్ 31 , ఝార్ఖండ్:

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే ఓ మహిళపై అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు రావడం ఝార్ఖండ్‌లో కలకలం రేపింది. సెరైకేలా ఖర్సావాన్ జిల్లాలోని గంహారియా పోలీస్ స్టేషన్‌లో ఈ దారుణం జరిగింది. భర్తపై ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళపై విధుల్లో ఉన్న ఓ పోలీస్ అధికారి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించారు. నిందితుడైన పోలీస్ అధికారిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నట్లు వారు శనివారం తెలిపారు.

ఫిర్యాదు చేయడానికి వెళ్తే అత్యాచారం!

పోలీసుల కథనం ప్రకారం, 'బాధితురాలు తన భర్తతో ఉన్న గృహ కలహాలకు సంబంధించి ఫిర్యాదు చేసేందుకు గురువారం రాత్రి గంహారియా పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. అయితే అప్పటికే చాలా రాత్రి కావడంతో స్టేషన్‌లో ఉన్న ఓ అధికారి ఆమెకు ఉదయం వరకు వేచి ఉండమని చెప్పారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని ఒక గదిలో నిద్రించేందుకు అవకాశం కల్పించారు. అయితే, కొద్దిసేపటి తర్వాత విధుల్లో ఉన్న ఓ పోలీస్ అధికారి ఆ గదిలోకి ప్రవేశించినట్లు బాధితురాలు ఆరోపించింది. అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు పేర్కొంది. తనపై అఘాయిత్యం జరుగుతున్న సమయంలో సహాయం కోసం గట్టిగా కేకలు వేసినప్పటికీ ఎవరూ స్పందించలేదని బాధితురాలు తెలిపింది. దీంతో అక్కడే ఉన్న కత్తిని తీసుకుని నిందితుడైన అధికారిపై దాడి చేసినట్లు చెప్పింది. దీంతో అతడు అక్కడి నుంచి పారిపోయాడని పేర్కొంది.'

డబ్బు ఆశ చూపి పంపించారని ఆరోపణ

మరుసటి రోజు ఉదయం ఈ ఘటన గురించి పోలీస్ స్టేషన్‌లోని ఇతర సిబ్బందికి తెలియజేశానని బాధితురాలు చెప్పింది. అయితే, తనకు న్యాయం చేయాల్సిన పోలీసులు, అది చేయకపోగా, డబ్బు ఆశ చూపి, తిరిగి ఇంటికి వెళ్లిపోవాలని చెప్పారని ఆరోపించింది. దీనితో సెరైకేలా సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ (ఎస్డీపీఓ) అనుభవ్ భరద్వాజ్ ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించినట్లు చెప్పారు.

రంగంలోకి దిగిన ఎస్?డీపీఓ

ఈ ఘటన తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎస్?డీపీఓ అనుభవ్ భరద్వాజ్ శుక్రవారం అర్ధరాత్రి తన బృందంతో కలిసి గంహారియా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. బాధితురాలిని కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. అనంతరం నిందితుడైన పోలీస్ అధికారిని అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం నిందితుడిని విచారణ చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు, ఘటన జరిగిన గదిని పోలీసులు సీల్ చేశారు. విచారణకు అవసరమైన సాక్ష్యాధారాలు సేకరించేందుకు ఈ చర్య తీసుకున్నామని భరద్వాజ్? వెల్లడించారు.

ఇండీ కూటమి మాక్ పార్లమెంట్

(మొదటి పేజీ తరువాయి)

తొలగించాలని డిమాండ్ చేశారు. సీఈసీని తొలగించాలని కోరుతూ ప్రతిపక్ష ఎంపీలు ఇప్పటికే పార్లమెంటు ఉభయ సభలలో ప్రతిపాదనలు ప్రవేశపెట్టారని, కానీ తమ నోటీసులను స్వీకరించలేదని ఖర్గే చెప్పారు. అందువల్లే ఈ సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని పేర్కొన్నారు.'రాజ్యాంగ సంస్థ గౌరవాన్ని కాపాడటానికే ఈరోజు ఈ ప్రతిపాదనను తీసుకువచ్చాం. సీఈసీపై మాకు ఎలాంటి వ్యక్తిగత విద్వేషం లేదు. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పనిచేయాలని మేం కోరుకుంటున్నాం. 2014 నుంచి అధికారంలో కొనసాగేందుకు మోదీ ప్రభుత్వం అన్ని కుట్రలు చేస్తోంది. 2023 చట్టం కల్పిస్తున్న రక్షణ కారణంగానే సీఈసీ ఓటు చోరీకి పాల్పడుతున్నారు. సర్ ప్రక్రియ ద్వారా దేశంలో ఉద్దేశపూర్వకంగానే 14 కోట్ల మంది ఓట్లను తొలగించారు. ఈ చట్టం ఆయనకు అన్ని విధాల చర్యల నుంచి రక్షణ కల్పిస్తోంది. 145 మంది ప్రతిపక్ష ఎంపీలను పార్లమెంటు నుంచి సస్పెండ్ చేసి, వారిని సభా కార్యకలాపాలలో పాల్గొనకుండా నిరోధించిన తర్వాత ఈ చట్టాన్ని ఆమోదించారు. అందుకే దీన్ని వెంటనే రద్దు చేయాలి. సర్? ప్రక్రియను నిలిపివేసి అక్రమంగా తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి. దేశంలో ఎన్నికలు ఏవైనా సరే వాటిని బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలి. ఇవే ఇండీ కూటమి ప్రధాన డిమాండ్లు' అని ఖర్గే అన్నారు.లోక్‌సభను పోలి ఉన్నట్లుగా ఈ మాక్ పార్లమెంట్ వేదికను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, ప్రతిపక్ష ఎంపీలు హాజరయ్యారు.

ఇస్రో ఖాతాలో మరో రికార్డ్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. సుమారు 50 మీటర్ల ఎత్తున్న ఈ రాకెట్, దాదాపు 18 నిమిషాల ప్రయాణం తర్వాత తనలోని ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీఓ)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టింది. రాకెట్‌లోని మూడు దశలూ నిర్దేశించిన విధంగా పనిచేశాయి. ముఖ్యంగా అత్యంత సంక్లిష్టమైన క్రయోజెనిక్ పైదశ కూడా విజయవంతంగా పనిచేయడంతో ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి చేర్చడం సాధ్యమైంది.

నాలుగు ఉపగ్రహాలతో మళ్లీ నావిక్ సేవలు

భారత్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ నావిక్‌కు ఈ ప్రయోగం ఎంతో కీలకం. అమెరికాకు చెందిన జీపీఎస్ తరహాలో పనిచేసే ఈ వ్యవస్థ, భారత్‌తో పాటు దేశ సరిహద్దుల నుంచి సుమారు 1,500 కిలోమీటర్ల పరిధి వరకు నావిగేషన్ సేవలను అందించగలదు. ఇప్పటికే కక్ష్యలో పనిచేస్తున్న మూడు ఉపగ్రహాలకు ఎన్‌వీఎస్-03 తోడవడంతో మొత్తం నాలుగు ఉపగ్రహాలతో నావిక్ వ్యవస్థ సేవలు అందించేందుకు సిద్ధమైంది. ఎన్‌వీఎస్-03 ఉపగ్రహంలో స్వదేశీ రుబీడియం అణు గడియారాన్ని అమర్చారు. ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థలో కచ్చితమైన సమయ నిర్ధారణ అత్యంత కీలకం. ఈ ఉపగ్రహంలో స్వదేశీ సాంకేతికతతో పాటు విదేశాల నుంచి సేకరించిన అణు గడియారాలనూ వినియోగించారు. ఎల్1, ఎల్5, ఎస్ బ్యాండ్లలో సంకేతాలను ప్రసారం చేసే సామర్థ్యం దీనికి ఉంది. 2,232 కిలోల బరువున్న ఈ ఉపగ్రహం ప్రస్తుతం నిర్దేశిత ప్రవేశ కక్ష్యలోకి చేరింది.

రైళ్లు, వాహనాలు, నౌకల ట్రాకింగ్‌కు ఉపయోగం

ఎన్‌వీఎస్-03 ఉపగ్రహం అందుబాటులోకి రావడంతో నావిక్ సేవలు మరింత బలోపేతం కానున్నాయి. రైళ్ల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, రహదారులపై ప్రయాణించే వాహనాల స్థానాన్ని గుర్తించడం, సముద్రంలో ప్రయాణించే నౌకల కదలికలను ట్రాక్ చేయడం వంటి అనేక పౌర అవసరాలకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుంది. రవాణా రంగంతో పాటు భద్రత, విపత్తుల నిర్వహణ, ఇతర కీలక రంగాల్లోనూ ఉపగ్రహ నావిగేషన్ సేవలకు ప్రాధాన్యం ఉంది. విదేశీ నావిగేషన్ వ్యవస్థలపై ఆధారపడకుండా దేశీయంగా అభివృద్ధి చేసుకున్న సాంకేతికతను వినియోగించుకోవడం వ్యూహాత్మకంగా భారత్‌కు ప్రయోజనం చేకూర్చనుంది. అలాగే దేశవ్యాప్తంగా ప్రామాణిక సమయాన్ని అమలు చేయాలనే కేంద్ర ప్రభుత్వ 'ఒకే దేశం ఒకే సమయం' ప్రాజెక్టులోనూ నావిక్ వ్యవస్థ కీలక పాత్ర పోషించనుంది. భారత ప్రామాణిక కాలమానంను మరింత కచ్చితత్వంతో అందించేందుకు అవసరమైన సాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఈ ఉపగ్రహాలు దోహదపడతాయి.

ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు

ఎన్‌వీఎస్-03 ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. నావిక్ వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ ప్రయోగం కీలక ముందడుగని పేర్కొన్నారు.

తెలంగాణలో ఓట్ల తొలగింపు కలకలం

(మొదటి పేజీ తరువాయి)

కేవలం 349 తిరసరణకు గురికాగా, మరో 2,346 పెండింగ్‌లో ఉన్నాయి. ఇకడే అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ గడువు ముగిసిన తర్వాత కూడా ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తులు ఎందుకు వచ్చాయి? ఈ దరఖాస్తుల స్వభావం ఏమిటి? వాటిని ఎవరు సమర్పించారు? ఏ ఆధారాలతో ఓటర్ల పేర్ల తొలగింపునకు ఆమోదం తెలిపారు? గడువు ముగిసిన తర్వాత వచ్చిన అభ్యంతరాలను స్వీకరించడానికి అనుసరించిన నిబంధనలు ఏమిటి? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ వ్యవహారంలో ఒక నిర్దిష్ట సామాజిక, మత, ప్రాంతీయవర్గానికి చెందిన ఓటర్లను లక్ష్యంగా చేసుకుని దరఖాస్తులు సమర్పించారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. గతంలో ముషీరాబాద్ నియోజకవర్గంలో ఓ బీఎల్ఏ తప్పుడు ఉద్దేశంతో ఫామ్-7 దరఖాస్తులు పెద్దసంఖ్యలో అందించాడనే ఆరోపణలతో ఆయనపై ఎన్నికల అధికారులు కేసు నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, వ్యక్తిగత ఓటర్లు సమర్పించిన ఫామ్-7 దరఖాస్తులు ఎన్ని? బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమర్పించిన దరఖాస్తులు ఎన్ని? ఒకే వ్యక్తి లేదా ఒకే బృందం సమర్పించిన బల్ దరఖాస్తులు ఎన్ని? తప్పుగా ఓటు తొలగింపునకు గురైన అర్హులైన పౌరులకు తిరిగి తమ హకును పొందే అవకాశం ఎలా కల్పిస్తున్నారు?.. వంటి సందేహాలను ఎన్నికల అధికారులు తీర్చాల్సి ఉన్నది.

హైదరాబాద్‌లో 1.09 లక్షల దరఖాస్తులు

రాజధాని హైదరాబాద్‌లో జనవరి 1 నుంచి అక్టోబర్ 28 వరకు మొత్తం 1,09,728 ఫామ్-7 దరఖాస్తులు అందాయి. వీటిలో 1,01,566 ఆమోదం పొందాయి. 4,984 తిరసరించగా, 3,178 పెండింగ్‌లో ఉన్నాయి. ముఖ్యంగా అక్టోబర్ 8 నుంచి 28 మధ్యనే హైదరాబాద్‌లో 9,560 దరఖాస్తులు అందగా, 9,272 ఆమోదం పొందాయి.

బాలల రక్షణ చట్టాల పై అవగాహనా

టీ మీడియా అ,క్టోబర్ 31 ,నారాయణఖేడ్:

శనివారం నారాయణఖేడ్ ఈ తక్షిలా పాఠశాలలో సురక్షిత బాల్యం, బాలల హక్కులపై అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా జూనియర్ సివిల్ జడ్జి ,జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ హిమబిందు హాజరుహాయి విద్యార్థుల హక్కులు , బాలల రక్షణ చట్టాలు, గుడ్ టచ్ బాడ్ టచ్ పై ప్రతియొక్కరు అవగాహనా కలిగి ఉండాలని సూచించారు . ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టరు రాసుల శ్రీశైలం మరియు ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్

● ఫిబ్రవరి 24 నుంచే వార్షిక పరీక్షలు!

టీమీడియా , అక్టోబర్ 31 , హైదరాబాద్ బ్యూరో :

తెలంగాణలో 2027 ఫిబ్రవరి 24 నుంచి ఇంటర్? మీడియట్? వార్షిక పరీక్షలు ప్రారంభించాలని ఇంటర్ బోర్డు యోచిస్తోంది. ఈ మేరకు సబ్జెక్టుల వారీగా సమగ్ర పరీక్షా షెడ్యూల్‌ను రూపొందించే ప్రక్రియను అధికారులు దాదాపు కొలిక్కి తెచ్చారు. ఈ సంవత్సరం నుంచి ఇంటర్ ఫస్టియర్ సైన్స్ గ్రూప్? విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఒకవేళ ఫిబ్రవరి 24న పరీక్షలు ప్రారంభించడం సాధ్యం కాకపోతే, మార్చి 3వ తేదీ నుంచి మొదలుపెట్టాలని ప్రత్యామ్నాయ షెడ్యూల్‌ను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇక ఈ పరీక్షలకు సంబంధించి ప్రాక్టికల్స్? మాత్రం ఫిబ్రవరి 1 నుంచే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రవేశ పరీక్షల సన్నద్ధకు ఇబ్బంది కలగకుండా మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఫిబ్రవరి 24 నుంచే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రెండు రాష్ట్రాల్లో పరీక్షా విధానాలు భిన్నంగా ఉన్నందున, ఒకే రోజున పరీక్షలు మొదలుపెట్టినా ఎలాంటి ఇబ్బందులూ ఉండబోవని అధికారులు భావిస్తున్నారు.

మహిళల అండాల అక్రమ సేకరణ ముఠా అరెస్ట్!

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో శెట్టి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ పేరుతో ఈ వ్యవహారం సాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దుర్గాప్రసాద్ అనే వ్యక్తి వివిధ రాష్ట్రాలకు చెందిన పేద యువతులను డబ్బు ఆశ చూపించి హైదరాబాద్‌కు రప్పించినట్లు సమాచారం. హాస్టల్‌లో ఉంటున్న యువతులను ప్రలోభపెట్టి వారి నుంచి అండాలను సేకరించి, వివిధ ఫెర్టిలిటీ కేంద్రాలకు అధిక ధరలకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

సమాచారం అందుకున్న సరూర్‌నగర్ పోలీసులు దాడులు నిర్వహించి ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. హాస్టల్‌లో ఉన్న 15 మంది యువతులను రక్షించి ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం వారిని రక్షణ గృహాలకు పంపించారు.

అపార్ట్‌మెంట్లలోనూ అండాల సేకరణ

ఈ వ్యవహారానికి సంబంధించి తొలుత బేగంపేటలోని ప్రకాశ్‌నగర్‌లో పోలీసులు ముఠాను గుర్తించారు. బిహార్, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 8 నుంచి 10 మంది యువతులను ఓ అపార్ట్‌మెంట్‌లో ఉంచి అండాలను సేకరిస్తున్నట్లు గుర్తించారు. గత ఏడాది నుంచి ఈ కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అమీ నీతా గర్ల్స్ హాస్టల్ పేరుతోనూ ఈ వ్యవహారం సాగినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ లభించిన సమాచారం ఆధారంగా సరూర్‌నగర్ పరిధిలో దాడులు నిర్వహించారు.

వివిధ రాష్ట్రాలకు విస్తరించిన నెట్‌వర్క్

మహిళల అండాల అక్రమ సేకరణ వ్యవహారంపై మల్కాజ్‌గిరి సీపీ సుమతి వివరాలు వెల్లడించారు. ఈ దందాలో మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన అమిత్ శర్మ ప్రధాన నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు. బేగంపేటకు చెందిన నిఖత్ పర్వీన్ రిక్రూటర్‌గా, రెజిమెంటల్ బజార్‌కు చెందిన రేష్మా ఖతూన్ ఐవీఎఫ్ ఏజెంట్‌గా వ్యవహరించినట్లు గుర్తించారు. వివిధ రాష్ట్రాల నుంచి యువతులను తీసుకొచ్చి ఈ కార్యకలాపాలు నిర్వహించినట్లు విచారణలో వెల్లడైంది.

కార్పొరేట్ ఆసుపత్రుల పాత్రపై ఆరా

ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉంది? సేకరించిన అండాలను ఏయే ఫెర్టిలిటీ కేంద్రాలకు సరఫరా చేశారు? వాటిని స్వీకరించిన ఆసుపత్రులు, కేంద్రాలకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా? అండాల సేకరణ, నిల్వ, రవాణా, వినియోగ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా జరిగాయా? అనే అంశాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత హక్కులు, వైద్యపరమైన భద్రతకు సంబంధించిన ఈ వ్యవహారంలో పూర్తి నెట్‌వర్క్‌ను వెలికితీసేందుకు పోలీసులు విచారణను ముమ్మరం చేశారు. అండాల అక్రమ సేకరణ వెనుక అసలు సూత్రధారులు ఎవరు? ఈ వ్యవహారంలో ఫెర్టిలిటీ కేంద్రాల పాత్ర ఎంత? అనే ప్రశ్నలకు పోలీసుల దర్యాప్తులో సమాధానాలు లభించాల్సి ఉంది.

కిచెన్లలో బొద్దింకలు, ఎలుకల వ్యర్థాలు..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు గుర్తించారు.కొన్ని హోటళ్లలో వంట నూనెను పదేపదే వినియోగిస్తుండగా, వంటగదుల్లో మురికి నీరు నిల్వ ఉండటం, అపరిశుభ్రమైన ఫ్రిజ్‌లు, తుప్పుపట్టిన వంట పాత్రలు, మురికిగా ఉన్న చిమ్నీలు, ఎగ్జాస్ట్‌లను గుర్తించారు. అంతేకాకుండా ఆహార తయారీలో పాల్గొనే సిబ్బంది హెయిర్ నెట్స్, గ్లౌజులు, అప్రాన్లు ధరించకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది.ఈ ఉల్లంఘనలపై చర్యలు చేపట్టిన అధికారులు అనుమానాస్పద కల్తీపై 21 ఆహార నమూనాలను సేకరించారు. కుళ్లిన కూరగాయలు, కలుషిత ఆహార పదార్థాలు, గడువు ముగిసిన వస్తువులు, పురుగులు పట్టిన ఆహార పదార్థాలు కలిపి మొత్తం 544 కిలోల ఆహారాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. పదేపదే వినియోగిస్తున్నారనే అనుమానంతో మరో 13 కిలోల వాడిన వంట నూనెను పారబోశారు.తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించిన తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, హోటల్ సజ్జీ, పిస్తా హౌస్, స్వీకార్ హోటల్, మండీ ఏ 36 అరేబియన్ కిచెన్, గోల్కొండ హోటల్ అండ్ రిసార్ట్స్, ఇంపీరియల్ మల్టీకుజిన్ రెస్టారెంట్, జైబా బేకరీలకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.మరోవైపు, తీవ్ర అపరిశుభ్రత, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన 14 హోటళ్లు, రెస్టారెంట్ల ఖీూూ× లైసెన్సులను అధికారులు సస్పెండ్ చేశారు. వెంటనే వ్యాపార కార్యకలాపాలను నిలిపివేయాలని ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై జరిమానాలతో పాటు తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

ఏపీలో మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఇందులో 8 చోట్ల అన్ని వార్డులతో సహా పూర్తి స్థాయిలో ఏకగ్రీవం కావడంతో అక్కడ ఎన్నికలు జరగడం లేదు. మిగిలిన చోట్ల ఎక్కువ వార్డులు ఏకగ్రీవం కాగా కొన్ని వార్డులకు మాత్రమే ఆయా చోట్ల ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 2,382 స్థానాలకు 11,805 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటి పరిధిలో 99,36,014 మంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు మొదట నోటిఫికేషన్ ఇచ్చింది.

మేయర్ స్థానానికి పోటీ

నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణలు, ఏకగ్రీవాల తర్వాత 92 పురపాలికల్లో 6,669 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఆత్మకూరు మున్సిపాలిటీలోని 20వ వార్డులో నామినేషన్లు వేసిన వారంతా ఉపసంహరించుకోవడంతో ప్రస్తుతం అక్కడ ఎన్నికలు నిర్వహించడంలేదు. పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల, దర్శి, ప్రొద్దుటూరు, కమలాపురం, రాయచోటి, ఆళ్లగడ్డ మున్సిపాలిటీలు, నగరపంచాయతీల్లో పాలకవర్గం అంతా ఏకగ్రీవమైంది. తొలిదశలో ఎన్నికలు నిర్వహిస్తున్న 13 నగరపాలక సంస్థల్లో 153 మంది అభ్యర్థులు మేయర్ స్థానానికి పోటీపడుతున్నారు. 922 డివిజన్ స్థానాల్లో 118 ఏకగ్రీవం కావడంతో మిగిలిన 804 డివిజన్ల పరిధిలో 3,073 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు.

స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు

కార్పొరేషన్ల పరిధిలో 6,384 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 59,97,918 మంది ఓటర్లు పోలింగ్‌లో పాల్గొనేందుకు వీలుగా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా భారీ స్థాయిలో పోలీసు బలగాలను మోహరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో గ్రాఫర్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు. 36,351 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు కోసం మోహరించారు. జిల్లాల్లో అందుబాటులోని 32,276 మంది పోలీసు సిబ్బందితో పాటు ఏపీఎస్?పీ నుంచి 2,730 మంది, ఇతర విభాగాల నుంచి 1,345 మంది సిబ్బందిని సమీకరించారు.

ఇందిరా గాంధీ వర్ధంతి



టీ మీడియా, అక్టోబర్ 31 పెబ్బేరు:
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొంతం దయాకర్ రెడ్డి మండల అధ్యక్షులు రామ్ రెడ్డి జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్ వెంకటేష్ సాగర్ కంటెస్టెడ్ సర్పంచులు లక్ష్మణ్ నాయుడు వనం మల్లేష్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ చెలిమిల్ల కృష్ణయ్య గౌడ్ బుల్లెట్ రాముడు రాజా గౌడ్ తాటికొండ ఆంజనేయులు తిరుపతయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేష్ కౌన్సిలర్లు శివసాయి తాటికొండ కృష్ణ శివ పెదరాముడు మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ వార్డు ఇన్చార్జిలు బుర్ర మోని రాములు వినయ్ వెంకటరమణ ధూపం రంగస్వామి గంధం ఉత్తమ్ లోకేష్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షకీల్ సోహైల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారాపోగు వెంకటేష్ గుమ్మడం కృష్ణ రాంపురం సత్యనారాయణ రెడ్డి పాతపల్లి చంద్రశేఖర్ నరేష్ రెడ్డి గంధం శివ చంటి నాయుడు మోతే లక్ష్మీకాంత్ కంచిరావుపల్లి బాలు బాలగౌడ్ శాంతమూర్తి పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి ఇందిరాగాంధీ

టీ మీడియా,అక్టోబర్ 31 ,కూసుమంచి:
బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషిచేసిన భారతరత్న, ఉక్కు మహిళ, భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ ప్రజల గుండెల్లో పేదల పెన్నిధిగా నిలిచారని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచారం పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరు వెంకటరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఇందిరా గాంధీ వర్ధంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండా కృష్ణవేణి



మహిపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హఫీజుద్దీన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మా దాసు ఉపేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ వీరభద్రం, చాట్ల పరశురాం, అంజయ్య, కొండా మహిపాల్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గుండా విజయ్ పాల్ రెడ్డి, బెల్లంకొండ కిరణ్, భారీ సురేష్, గుండా భూపాల్ రెడ్డి, చంద్రయ్య, పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వర్ధంతి, వల్లభయ్ పటేల్ జయంతి

టీ మీడియా, అక్టోబర్ 31 ,నారాయణఖేడ్:
శనివారం ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే స్వగృహం లోని ఆయన నివాసంలో, దేశ ప్రజలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి ప్రజల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకు పోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని వివరించారు.
దేశ సమైక్యత కోసం అపారమైన కృషిచేసి సంగటితం చెసి 565 సంస్థానాలను భారత్లో విలీనం చేసి అఖండ భారతదేశాన్ని నిర్మించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆత్మ చేర్మెన్ వినోద్ పటేల్ , మున్సిపల్ వైస్



చేర్మెన్ దారం శంకర్ సెట్ కౌన్సిలర్లు బాణపురం రాజు, సుబూర్, వివేకానంద, మురళి .. సర్పంచ్ లు హన్మంత్.నర్సింగ్. హన్మశీడ్లు.గోవిందా నాయక్.చందర్ నాయక్ .ముదిరాజ్ తాలూకా అధ్యక్షులు శంకర్. కిషన్ రాథోడ్ బేస్ జిల్లా నాయకులు రాజు. సంగప్ప. అంజిరెడ్డి.సాయిలు. శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, టవల్స్ అందజేత



టీ మీడియా,అక్టోబర్ 31, పెబ్బేరు:
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ పరిధిలోని మోడల్ స్కూల్ (జూనియర్ కళాశాల)లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్రంకు పెట్టెలు టవల్స్ను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు ఈ సందర్భంగా శనివారం హాస్టల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో చదువుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు విద్యార్థులు ఈ వసతులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారుకళాశాలలో వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సొజన్య దిలీప్ రెడ్డి పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ నాయకులు రాములు యాదవ్ సురేందర్ గౌడ్ రణధీర్ రెడ్డి రామన్ గౌడ్ భాను ప్రకాష్ రెడ్డి వినోద్ భాను ప్రకాష్ సునీల్ రెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అక్కల జ్యోతి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనం కూల్చివేయడం సరికాదు

⏭ సర్పంచ్ సదర్ లాల్

టీ మీడియా, అక్టోబర్ 31, అశ్వాపురం:
గ్రామపంచాయతీ పరిధిలోని కాలువ బజార్లో ఉన్న అంగన్వాడీ సెంటర్ నెం.6 భవనాన్ని స్థానిక సర్పంచ్ బానోత్ సదర్ లాల్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా భవనాన్ని పరిశీలించగా, భవనం చాలా వరకు బాగానే ఉందని, వర్షాకాలంలో వర్షపు నీరు నిల్వ ఉండటం, కిటికీలు పాక్షికంగా ధ్వంసం కావడం వంటి సమస్యలు ఉన్నాయని గుర్తించారు.అయితే, అంగన్వాడీ కేంద్రాన్ని అక్కడి నుంచి తొలగించి అద్దె భవనంలో నిర్వహించడం వల్ల ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ భవనం నిరుపయోగంగా మారి క్రమంగా శిథిలావస్థకు చేరే పరిస్థితి ఏర్పడుతోందని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ భవనానికి సుమారు రూ.30,000 ఖర్చుతో అవసరమైన మరమ్మతులు చేపడితే తిరిగి చక్కగా వినియోగంలోకి తీసుకురావచ్చని, అలాంటి భవనాన్ని కూల్చివేసి కొత్త భవనం మంజూరు చేయాలని కోరడం కంటే ఉన్న భవనాన్ని మరమ్మతు చేసి ఉపయోగించుకోవడం సముచితమని తెలిపారు.సీడీపీఓ అధికారులు ఈ భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేయించి, ప్రస్తుతం అద్దె భవనంలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాన్ని తిరిగి ఈ ప్రభుత్వ భవనంలోనే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.



పదవి విరమణ కార్యక్రమములో ఆత్మ చేర్మెన్

టీ మీడియా, అక్టోబర్ 31 ,నారాయణఖేడ్:
శనివారం కంగ్టి మండలం ఎంపీడీఓ దయాకర్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని వారికి వారి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ ఆత్మ చేర్మెన్ వినోద్ పటేల్ , ఖేడ్ మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ దారం శంకర్ సెట్ , కౌన్సిలర్ బాణపురం రాజు పాల్గొన్నారు . వారు మాట్లాడుతు పదవి విరమణ ఉద్యోగములో ఒక మరపురాని రోజు అని దీనిని ప్రతి ఉద్యోగికి ఏదో ఒక రోజు విరమణ చెయాల్సిందే అని అన్నారు . దయాకర్ సార్ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలసి శేషజీవితం



గడపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత్తుకు బానిసైతే భవిష్యత్తు చిత్తే!

⏭ ఎక్సైజ్ సీఐ పి.లింగా గౌడ్

టీ మీడియా,అక్టోబర్31,సింగరేణి(కారేపల్లి):
క్షణిక ఆనందం కోసం మాదక ద్రవ్యాల జోలికి వెళితే విలువైన భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకున్నట్లేనని సింగరేణి ఎక్సైజ్ సీఐ పి.లింగా గౌడ్ హెచ్చరించారు.విద్యార్థులు గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు,చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలతో జీవితంలో ఎదగాలని పిలుపునిచ్చారు.ఖమ్మం జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సింగరేణి మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి,ఇతర మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ లింగా గౌడ్ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే క్రమశిక్షణ,సత్ప్రవర్తన అలవర్చుకోవాలని సూచించారు.చెడు వ్యసనాలకు ఒక్కసారి బానిసైతే ఆరోగ్యంతో పాటు చదువు,కుటుంబం,భవిష్యత్తుపైనా తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు పట్టుదలతో చదవాలని సూచించారు.తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల కోసం కాకుండా తమ



భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఇష్టంతో,బాధ్యతతో విద్యనభ్యసించాలన్నారు.మంచి విద్య,క్రమశిక్షణ,సత్ప్రవర్తనే విద్యార్థుల విజయానికి బలమైన పునాదులని పేర్కొన్నారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు వాటి వల్ల కలిగే అనర్థాలపై తోటి విద్యార్థులు,యువతకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎన్.విజయకుమారి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.సురేష్,అధ్యాపకులు,ఎక్సైజ్ శాఖ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు పదవీ విరమణ



టీ మీడియా ,అక్టోబర్ 31 ,నారాయణఖేడ్:
మండల పరిధిలోని నాగూర్ కె. ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు అజ్జే రవీందర్ -- మల్లేశ్వరి దంపతుల పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రవీందర్ రావు సార్ ఉపాధ్యాయ వృత్తిలో అందించిన విశిష్ట సేవలను, విద్యార్థుల అభ్యున్నతికి మరియు విద్యారంగ అభివృద్ధికి వారు చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగలిగిద్ద మండల విద్యాధికారి మన్మధ కిషోర్, నాగలిగిద్ద కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిద్ధారెడ్డి , పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, నాగలిగిద్ద మండల అధ్యక్షులు శేరికార్ రమేష్ , మండల అసోసియేట్ అధ్యక్షులు విజేందర్ రెడ్డి , పెద్ద గోపులారం ప్రధానోపాధ్యాయులు భాస్కర్, గంగాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి , విట్టల్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు, ప్రముఖులు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంటింటికీ ఎమ్మెల్సీ ఓటు నమోదు

⏭ కాంగ్రెస్ మండల

అధ్యక్షుడు రాంబాబు

టీ మీడియా,అక్టోబర్31,సింగరేణి(కారేపల్లి):
అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ సింగరేణి మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు కోరారు.సింగరేణి మండలం భాగ్యనగర్ తండాలో సర్పంచ్ బానోత్ హీరాలాల్తో కలిసి ఆయన ఇంటింటికీ తిరుగుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఓటరు నమోదుకు గడువు తక్కువగా ఉన్నందున అర్హులైన పట్టభద్రులు ఆలస్యం చేయకుండా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.ఓటు హక్కు పొందేందుకు అవసరమైన ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డికి మద్దతు తెలిపి,మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు



గుగులోత్ భీముడు నాయక్,మండల పార్టీ సమన్వయకర్త వాంకుడోత్ గాంధీ,ఐఎన్టీయూసీ నాయకుడు లావు డ్యాఈర్య,బీఎల్ఏ గుగులోత్ ప్రసాద్,నాయకులు వాంకుడోత్ రాంబాబు,కోఆర్డినేటర్ దారావత్ యేసు,దాస్య,బన్సీ,సామ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

⏭ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్

టీ మీడియా ,అక్టోబర్ 31 ,నారాయణఖేడ్:

ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ ఉపయోగించి సోషల్ మీడియాను బాగా వాడుతున్నారని అందులో కూడా విద్యార్థులు ఎంతగానో ఉపయోగిస్తున్నందున వారందరూ సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణ ఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీశైలం అన్నారు. శనివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ లో ఏర్పాటు చేసిన సైబర్ భద్రత సురక్షిత ఇంటర్నెట్ సురక్షిత విద్యార్థి అనే అంశంపై వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరూ ఆండ్రాయిడ్ సెల్ వాడుతున్నందున ప్రస్తుతం ఏపీకే ఫైల్ లాంటివి అనేకం వస్తున్నాయని వాటిని ఓపెన్ చేయకుండా జాగ్రత్తపడాలన్నారు . అదేవిధంగా సైబర్ మోసగాళ్లు వివిధ రకాలుగా కాల్స్ చేసి అందర్నీ ఇబ్బందులు గురి చేస్తున్నారని దీని పట్ల కూడా జాగ్రత్త ఉండాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులను కానీ మహిళలు కానీ ఎవరైనా వేధిస్తే ఫోక్సో చట్టం అమలు ఉందని విద్యార్థులు భయపడకుండా తమకు ఎవరైనా ఇబ్బందులు గురి చేస్తే చెప్పాలన్నారు . ఎవరికైనా ఎలాంటి సహాయం అవసరం ఉన్న 100



కు కాల్ చేయాలని , సైబర్ క్రైమ్ కు గురైతే 1930 కు కాల్ చేసి వివరాలను చెప్పాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతమన్నారు . ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు సునంద, బసమ్మ, అశోక్ గౌడ్ చంద్రశేఖర్, సంగ్రామ్, భరోసా సభ్యులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్హెచ్ఏఐ హైవేపై విజిలెన్స్ తనిఖీలు



⏭ చేపట్టాలని స్థానికుల డిమాండ్

టి మీడియా , అక్టోబర్ 31 , ఖమ్మం రూరల్:

పొన్నేకల్ నుంచి కొరవి వరకు జరుగుతున్న ఎన్హెచ్ఏఐ హైవే నిర్మాణ పనులపై విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా? పనులకు ఉపయోగిస్తున్న మట్టి, కంకర తదితర నిర్మాణ సామగ్రి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? అనే అంశాలపై సమగ్రంగా పరిశీలించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.అరకోడు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలు, రహదారి నిర్మాణ విధానంపై స్థానికుల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత ఎన్హెచ్ఏఐ అధికారులు, విజిలెన్స్ విభాగం, నాణ్యతా పరీక్షల బృందాలు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజాధనం వెచ్చించి నిర్మిస్తున్న జాతీయ రహదారి పనుల్లో పారదర్శకత, నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు.

పాఠశాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలి

టీ మీడియా ,అక్టోబర్ 31, నారాయణఖేడ్ :

ఫినాయిల్ తాగి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ప్రాణాలతో బయటపడ్డ మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థిని పలువురు పరామర్శించారు . ప్రతి గురుకులాలను ఉన్నత అధికారులు సందర్శించాలి. ప్రతి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల్లో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని సబ్ కలెక్టర్ మేడం గారికి వినపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షులు నర్సాపూర్ శంకర్ , సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రమేష్ లు మాట్లాడుతు నారాయణఖేడ్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ లో హర్షిత్ గౌడ్ టెన్త్ క్లాస్ చదువుతున్నాడు అతను మొబైల్ హాస్టల్లోకి తీసుకురావడంతో ప్రిన్సిపాల్ కి మొబైల్ దొరికిందని భయంతో ఫినాయిల్ తాగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది. కాని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల్లో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేసి మీటింగ్ ఏర్పాటు చేయాలి దీంతోపాటు విద్యార్థులకు ఇలాంటి ఆలోచనలు రాకుండా ప్రతి అంశంపై సెమినర్స్ నిర్వహించి అవగాహన కల్పించాలి అప్పుడు ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడం జరుగుతుంది .కాబట్టి ప్రతి



గురుకులాల్లో నెలలో రెండుసార్లు సెమినర్స్ సదస్సులు ప్రతినెల పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాలలను సందర్శించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ డివిజన్ నాయకులు మోహన్ తల్లిదండ్రుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు అశోక్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ ఉన్నారు.

పేదలు,రైతుల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడు

⏭ కారేపల్లిలో సామినేని

రామారావు ప్రథమ వర్ధంతి

టీ మీడియా,అక్టోబర్31,సింగరేణి(కారేపల్లి):

పేదలు,రైతుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన త్యాగశీలి,సీపీఎం సీనియర్ నాయకుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి సామినేని రామారావు అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కె. నరేంద్ర కొనియాడారు.సామినేని రామారావు ప్రథమ వర్ధంతిని శనివారం కారేపల్లిలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కొండబోయిన నాగేశ్వరరావు,కె.నరేంద్ర మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై సామినేని రామారావు రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం తపించడంతో పాటు ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ చివరి వరకు నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా జీవించారని పేర్కొన్నారు.తన సొంత భూమిని గ్రామంలోని పేదలకు ఇళ్ల స్థలాల కోసం ఇచ్చిన ఉదార స్వభావం ఆయనదని గుర్తుచేశారు.కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తూ మానవతావాదిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు.ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పేదలు, రైతులు,కార్మికుల హక్కుల కోసం పోరాటాలు మరింత ఉధృతం చేయడమే సామినేనికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.సామినేని రామారావు హత్య కేసు విషయంలోనూ సీపీఎం నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు.కేసులో అసలు నిందితులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని, విచారణను పక్కదారి



పట్టిస్తున్నారని వారు ఆరోపించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కఖమ్మం పోలీస్ కమిషనర్ వ్యవహారశైలిపై విమర్శలు చేస్తూ,కేసులో నిజమైన నిందితులను గుర్తించి అరెస్టు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు తలారి దేవప్రకాష్,వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి,నాయకులు ముక్కా సీతారాములు,ప్రజానాట్యమండలి నాయకుడు కరకపల్లి రాయమల్లు,మేకల రమేష్,మంద శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు వాయిదాలకు డుమ్మా,వారెంట్

⏭ అమలు చేసిన ఏన్కూరు పోలీసులు

టీ మీడియా ,అక్టోబర్ 31 , ఏన్కూరు :

కోర్టు విచారణకు నిర్ణయించిన వాయిదాలకు హాజరుకాకపోవడంతో నిందితుడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్బీడబ్ల్యూ) జారీ అయింది. దీంతో ఏన్కూరు పోలీసులు వారెంట్ను అమలు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని, న్యాయస్థానం ఆదేశాల మేరకు సబ్జైలుకు తరలించారు. పోలీస్ఉద్యోగాలు వెతకండిపోలీసుల వివరాల ప్రకారం.. ఏన్కూరు పోలీస్స్టేషన్ పరిధిలో క్రైమ్ నంబర్ 19/2026 కింద బీఎన్ఎస్, పోక్సో చట్టం ప్రకారం నమోదైన కేసులో చల్లా ఎల్లయ్య (32) నిందితుడిగా ఉన్నాడు. విచారణకు సంబంధించి పలు వాయిదాలకు హాజరుకాకపోవడంతో అక్టోబర్ 30న ఖమ్మం రెండో ఫాస్ట్ట్రాక్ సెషన్స్ కోర్టు ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అక్టోబర్ 31న



పోలీసులు వారెంట్ను అమలు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

ఆరుతడి పంటలు సాగు చేయాలి



⏭ ఏ ఈ ఓ. రవీందర్

టీ మీడియా ,అక్టోబర్ 31 ,కూసుమంచి:

సరిపడ సాగునీరు లేనందున వరి పంటకు ప్రత్యామ్నాయంగా రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని కూసుమంచి మండల వ్యవసాయ విస్తరణ అధికారి కె రవీందర్ సూచించారు. శనివారం జీళ్లచెరువు గ్రామపంచాయతీ కార్యాలయం నందు రైతులతో కేత్ బచావో అభయాన్ – ఎలినో ఎఫెక్ట్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ రైతులకు నీటి లభ్యతను బట్టి సాగు చేయాల్సిన పంటల వివరాలను తెలియజేశారు. ఆరుతడి పంటలైన పెసర, మినుము, నువ్వులు, కుసుమ, జొన్న, కూరగాయ పంటల సాగు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఐతగాని వెంకటరమణ, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్, జి పి ఓ శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల వేటకు యత్నం

⏭ ముగ్గురు అరెస్ట్..

⏭ రెండు నాటు తుపాకులు స్వాధీనం

టీ మీడియా, అక్టోబర్ 31, దమ్మపేట:



నాటు తుపాకులతో అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణులను వేటాడేందుకు వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను దమ్మపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రెండు నాటు తుపాకులు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చెన్నువారిగూడెం గ్రామ శివారులో నాటు తుపాకులతో వన్యప్రాణుల వేటకు వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిని కారం నాగేంద్రబాబు (34), కారం చిట్టిబాబు (27), మోడియం సురేంద్రబాబు (25)గా గుర్తించారు.వీరు కొంతకాలంగా తమ వద్ద ఉన్న నాటు తుపాకులతో సమీప అటవీ ప్రాంతాల్లో అడవి జంతువులను వేటాడుతున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి రెండు నాటు తుపాకులు, సుమారు 100 గ్రాముల గన్పౌడర్, 37 చిన్న ఇనుప గుండ్లు, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న మరో వ్యక్తి పెనుబల్లి శ్రీను ఇప్పటికే దమ్మపేట పోలీస్స్టేషన్లో నమోదైన మరో కేసులో అరెస్టయి జైలులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. వన్యప్రాణులను వేటాడటం, వాటి మాంసాన్ని అక్రమంగా విక్రయించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు ప్రజలు పోలీసు, అటవీ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు, దమ్మపేట ఎస్సై రాజేష్ కుమార్తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి కాంగ్రెస్ నినాదం



టీ మీడియా ,అక్టోబర్ 31 ,దేవరకద్ర:

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి .ఈ సందర్భంగా రూ.30 లక్షల నిధులతో ఫుడ్ గ్రెయిన్ స్టోరేజ్ గోదాం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని ఈద్గా వద్ద 5 లక్షల రూపాయల నిధులతో నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే 42 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మిషన్ భగీరథ నీటి ట్యాంకును ప్రారంభించారు. అనంతరం పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.


కౌన్సిల్ సమావేశంలో 34 అంశాలకు ఆమోదం



టీ మీడియా,అక్టోబర్ 31, రామకృష్ణాపూర్:

క్యాతనపల్లి మున్సిపాలిటీలో శనివారం చైర్ పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. 34 అంశాల ఎజెండాకు సభ్యులు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, చైర్ పర్సన్ సంధ్యారాణి, వైస్ చైర్ పర్సన్ సరిత, కౌన్సిలర్లు హాజరయ్యారు. అనంతరం ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.

కెసిఆర్ సీఎం కావాలని పాదయాత్ర



టీ మీడియా, అక్టోబర్ 31, దేవరకద్ర:
కేసీఆర్ మళ్ళీ సీఎం కావాలని కోరుకుంటూ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేసిన యువకుడు చిన్న నరసింహను సన్మానించి,అభినందించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గురకొండ గ్రామానికి చెందిన చిన్న నరసింహ అనే యువకుడు కేసీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి పాదయాత్ర చేశాడు.పాదయాత్ర పూర్తి చేసుకోని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదం తీసుకొని వచ్చిన చిన్న నరసింహను దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.కేసీఆర్ మీద ప్రేమతో,ఆయన పాలన మళ్ళీ కోరుకుంటూ కాలి నడకన వెళ్లాలనే సంకల్పం గొప్పదని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అభిమానం వెల్లువెత్తుతున్నదనీ ...ఆయన తిరిగి సీఎం కావాలనే ఆకాంక్ష రోజురోజుకూ అందరిలోనూ బలపడుతున్నదన్నారు.
చిన్న నరసింహ ఆకాంక్ష నిజమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ సుభిక్షంగా ఉందని,మళ్ళీ ప్రజల ఆశీర్వాదంతో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాజీ ఎమ్మెల్యే ఆల రెడ్డి స్పష్టం చేశారు..

కూరాకుల, నల్లమల కుటుంబాలను



● పరామర్శించిన
మాజీ ఎంపీ నామ

టీ మీడియా, అక్టోబర్ 31 ,ఖమ్మం:
ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణంను ఖమ్మం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఇటీవల అమెరికాలోని న్యూయార్క్‌లో ఉన్నత చదువుల కోసం వెళ్లి గుండెపోటుతో మృతి చెందిన ఖమ్మం కార్పొరేషన్ పరిధికి చెందిన నల్లమల ఆనంద్ కుమార్తె అక్షిత కుటుంబ సభ్యులను వారి నివాసంలో పరామర్శించారు. అక్షిత మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాదరావు, వాకదాని కోటేశ్వరరావు, కోలేటి నవీన్, నాయకులు, ఆనంద్ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

స్కూల్ వ్యాన్ బోల్తా






● 12 మంది
విద్యార్థులకు గాయాలు

టీమీడియా , అక్టోబర్ 31 , కురవి :
పాఠశాలకు వెళ్లేందుకు ఎంతో ఉత్సాహంగా స్కూల్ వ్యాన్ ఎక్కిన చిన్నారులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థులతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 12 మంది చిన్నారులు గాయపడ్డారు. అయితే వ్యాన్ చెరువు శిఖంలోని బూరుగు చెట్టుకు తగిలి ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గీతాంజలి ప్రైవేట్ పాఠశాలకు చెందిన టాటా ఏస్ వ్యాన్ శనివారం ఉదయం రేకుల తండాలో విద్యార్థులను ఎక్కించుకుంది. అనంతరం కురవి, తిరుమలాపురం గ్రామాల్లో మరికొందరు చిన్నారులను ఎక్కించుకుని నల్లెల్లకు బయలుదేరింది. ఈ క్రమంలో తిరుమలాపురం శివారులోని పెద్ద చెరువు కల్వర్టు వద్దకు రాగానే వ్యాన్ ఒక్కసారిగా అదుపుతప్పింది. రోడ్డు దిగి కల్వర్టు అంచు నుంచి కిందకు వెళ్లి చెరువు శిఖంలో బోల్తాపడింది. ఈ క్రమంలో అక్కడున్న బూరుగు చెట్టుకు వ్యాన్ తగిలి ఆగిపోయింది. వ్యాన్ చెట్టుకు తగిలి ఆగిపోవడంతో అందులోని చిన్నారులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. చెట్టు అడ్డుగా లేకుంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లేదని స్థానికులు పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో రేకుల తండాకు చెందిన రెండో తరగతి విద్యార్థిని దక్షిత, రామచంద్రాపురానికి చెందిన యూకేజీ విద్యార్థి వేదాంశ్, తిరుమలాపురానికి చెందిన వెల్లెను వేదాంశ్, కురవికి చెందిన కానుగంటి తన్మయి శ్రీతో పాటు మొత్తం 12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న కురవి ఎస్సై సతీష్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.
ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్!
ప్రమాదం గురించి తెలియగానే పిల్లల తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకున్నారు. డ్రైవర్ పందిరి రాజేష్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. వాహనం నడుపుతున్న సమయంలో ఫోన్‌లో మాట్లాడుతుంటాడని డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొందరు అతడిపై దాడికి పాల్పడటంతో డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు.

ఎస్‌బీఐటీలో ఆధునిక ముద్రణ యంత్రం ఆవిష్కరణ

● క్యూఆర్ కోడ్‌తో సులభంగా ప్రింట్లు

టీ మీడియా ,అక్టోబర్ 31 , ఖమ్మం బ్యూరో:
విద్యార్థుల సౌకర్యార్థం ఎస్‌బీఐటీ కళాశాల ఆవరణలో ఆధునిక ముద్రణ యంత్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన యంత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల నిత్య విద్యాభ్యాసంలో నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, హాల్‌టికెట్లు తదితర పత్రాల ముద్రణ అవసరాన్ని గుర్తించి ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే ‘ఎర్లీ ప్రింట్స్’ యంత్రాన్ని కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ప్రింట్ కావాల్సిన డాక్యుమెంట్‌ను విద్యార్థులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అప్‌లోడ్ చేస్తే, తమకు అవసరమైన వివిధ సెట్టింగ్స్‌కు అనుగుణంగా ప్రింట్లు పొందవచ్చని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య వివరించారు.విద్యార్థుల నిత్య అవసరాలు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. ప్రింట్ల కోసం ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం



లేకుండా కళాశాల ఆవరణలోనే ఈ యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యాసంబంధిత పత్రాలతో పాటు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు, పాన్ కార్డు వంటి వ్యక్తిగత పత్రాలను ఇతరుల చేతికి ఇవ్వకుండా స్వయంగా ప్రింట్లు తీసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట అభివృద్ధికి కొత్త దిశ

● సంక్షేమమే లక్ష్యంగా పగడాల
రమాదేవి రాంబాబు అడుగులు

టీ మీడియా, అక్టోబర్ 31, దమ్మపేట:
గ్రామాభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాల నిర్మాణమే కాదు.. ప్రతి కుటుంబానికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం, ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడం, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే అసలైన లక్ష్యం. ఈ దిశగా ప్రజా సంక్షేమాన్ని ప్రధాన ధ్యేయంగా పెట్టుకొని దమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ముందుకు సాగుతున్నారు.
సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం
గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా ఆమె పనిచేస్తున్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారిస్తున్నారు. ప్రజలకు నిత్యం ఎదురయ్యే ఇబ్బందులను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారు.
పారిశుధ్యానికి పెద్దపీట..
ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్యం కీలకమని గుర్తిస్తూ గ్రామ పరిసరాల పరిశు



భ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. మురుగునీటి కాలువల నిర్వహణ, చెత్త సేకరణ, వీధుల పరిశుభ్రత, దోమల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పరిశుభ్రమైన వాతావరణం ద్వారానే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమనే లక్ష్యంతో గ్రామాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు.
మౌలిక వసతుల కల్పనతో సమగ్ర అభివృద్ధి
గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి కార్యాచరణ రూపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.
అధికారుల సమన్వయంతో
గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల సమన్వయం ఎంతో అవసరమని భావిస్తున్నారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం, ప్రభుత్వ నిధులు, సంక్షేమ పథకాల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నారు.
ప్రజలకు అందుబాటులో ఉంటూ.
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామపంచాయతీ పాలన సాగిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుంటూ దమ్మపేటను అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పగడాల రమాదేవి రాంబాబు ముందుకు సాగుతున్నారు. ప్రజల భాగస్వామ్యం, అధికారుల సహకారం, సమన్వయంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తన ప్రాధాన్యంగా అడుగులు వేస్తున్నారు.

డ్రైనేజీ నిర్మాణం ప్రారంబించిన మున్సిపల్ చైర్మన్

టీ మీడియా, అక్టోబర్ 31 పెబ్బేరు:
వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ప్రజల దీర్ఘకాలిక సమస్యకు తెరపడింది వార్డు ప్రజల విజ్ఞప్తి మేరకు శనివారం 6వ వార్డులో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి స్థానిక కౌన్సిలర్ తాడికొండ కృష్ణ శివ సాయి పనులకు శ్రీకారం చుట్టారు
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వనపర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో పట్టణంలోని ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు 6వ వార్డులో గత కొంతకాలంగా వర్షాకాలంలో డ్రైనేజీ నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకే ఈ పనులు చేపట్టినట్లు స్పష్టం చేశారు కాంట్రాక్టర్లు అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని



ఆదేశించారు కౌన్సిలర్ తాడికొండ కృష్ణ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు మున్సిపల్ పాలకవర్గం నిరంతరం శ్రమిస్తోందని అన్నారు స్థానిక ప్రజల సహకారంతోనే వార్డులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రణధీర్ రెడ్డి సునీల్ రెడ్డి వార్డు ప్రజలు ఈడిగ సత్యం గౌడ్ కుమ్మరి వెంకటేష్ కృష్ణ రాఘవేందర్ తాటికొండ వెంకటయ్య దశరథం చింతలయ్య రఘు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయం

● పోలీస్ కమిషనర్

టీ మీడియా, అక్టోబర్ 31 ఖమ్మం బ్యూరో:
ప్రజల భద్రతకు భరోసా.. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యమే ధ్యేయంగా కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమన్ని నిర్వహిస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.
ఇటీవల కాలంలో టేకులపల్లి లోని కేసీఆర్ టవర్ ప్రాంతంలో కొంతమంది గంజాయి సేవిస్తున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఖమ్మం డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సిఏఆర్ ఫోర్స్, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, సెంట్రల్ క్రైమ్ స్టేషన్, ఈగల్ ఫోర్స్, క్లూస్ టీమ్, మొత్తం 286 మంది పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేయడంతో పాటు కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 52 బ్లాక్ లలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేని 62 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలు స్వాధీనం



చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిదంగా 105 మంది వేలిముద్రలు తీసుకొని పరిశీలించడం జరిగింది. గంజాయి అమ్ముతున్న ఇద్దరిని, గంజాయి సేవిస్తున్న 12 మంది, 50 గ్రాముల పొడి గంజాయి,ముగ్గురు చోరి నిందితులను, ఇద్దరు అనుమానితులు గుర్తించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నేరరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ ప్రాంతంలో స్థానిక ప్రజలు కోరుకున్నట్లు పోలీస్ పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేస్తామని, బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ మాట్లాడి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిదంగా స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల వల్ల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానికులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికపై నిరతరం నిఘా ఉంటుందన్నారు. స్థానికంగా ఏలాంటి గొడవలకు పోకుండా ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వుండాలని సూచించారు.
స్థానిక ప్రజలకు ఎలాంటి అభద్రత భావం లేకుండా ఇలాంటి ఆకస్మికంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు రమణమూర్తి, ఎస్బీ ఏసీపీ మహేష్, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిసియస్ ఏసీపీ సర్వర్, సిఐలు సాదిక్ పాషా, చిట్టిబాబు, కరుణాకర్, శివప్రసాద్, నాగరాజు, ఆర్ ఐ లు కామరాజు, శ్రీశైలం, సురేష్, పాల్గొన్నారు.